క్లుప్తంగా

వైద్య సేవలను సద్వినియోగం చేసుకోండి



కూటాగుండ్లలో వైద్యసేవలు అందిస్తున్న డాక్టర్ సందీప్

హనుమంతునిపాడు: ఇంటింటికి ఫ్యామిలీ డాక్టర్ వైద్య సేవలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ డి.సందీప్ సూచించారు. బుధవారం కూటాగుండ్లలో ఇంటింటికి ఫ్యామిలీ డాక్టర్ వైద్య సేవల శిబిరం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో 68 మందికి వివిధ పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ సందీప్, ఎంఎల్ హెచ్‌పీ, ఆరోగ్య సిబ్బంది. ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవం



మాట్లాడుతున్న ఎస్సై నాగేశ్వరరావు

టంగుటూరు: స్థానిక పోతుల చెంచయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల 52వ వార్షికోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై నాగేశ్వరరావు మాట్లాడుతూ.. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల ఉన్నత చదువులకు కావాల్సిన ఆర్థిక సహాయాన్ని అందిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ నారాయణ అధ్యక్షతన త్వరలో రిటైర్ కానున్న వీరనారాయణరావును సత్కరించారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో డీటీ శ్రీనాథ్, ఏఓ స్వర్ణలత, సింగరాయకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రాజశేఖర్, కళాశాల అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఆరోగ్య శ్రీ కార్డులు నూరు శాతం పంపిణీ చేయాలి

హనుమంతునిపాడు: మండలంలోని 14 హెల్త్ క్లినిక్ సెంటర్ల పరిధిలో ఆరోగ్య శ్రీ కార్డులు, ప్రధానమంత్రి ఆయుష్‌మాన్ భారత్ కార్డులను లబ్ధిదారులకు నూరు శాతం అందజేయాలని ఎంపీడీఓ కె.లలిత సూచించారు. బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో వైద్య సిబ్బంది, కార్యదర్శులు, ఏఎన్ఎంలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయా కార్డుల ద్వారా ఏఏ వ్యాధులకు వైద్య సేవలు అందిస్తారో ప్రజలకు తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో ఏఓ కృష్ణారావు, ఈఓఆర్డీ షేక్ షరీఫ్, కార్యదర్శులు బ్రహ్మాచారి, శ్రావణ సంధ్యా, రామకృష్ణారెడ్డి, రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

95 మందికి వైద్య పరీక్షలు



వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ కావ్య

జరుగుమల్లి: గ్రామీణుల ఇంటి వద్దకే వెళ్లి వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని ప్రవేశపెట్టినట్లు జరుగుమల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ కె.కావ్య పేర్కొన్నారు. మండలంలోని కె.బిట్రగుంట గ్రామంలో బుధవారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. 95 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు అందించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ తిరుపతమ్మ, ఏఎన్ఎం. జయభారతి, ఎంఎల్‌హెచ్‌పీ శ్రీనాథ్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

దద్దాల ర్యాలీ.. దద్దరిల్లిన కనిగిరి

- సుమారు 20 వేల మంది వైఎస్సార్ సీపీ శ్రేణులు హాజరు
- మార్మోగిన జగన్ నినాదం

కనిగిరి రూరల్: వైఎస్సార్ సీపీ కనిగిరి నియోజకవర్గ ఇన్‌చార్జిగా నియమితులైన డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ పరిచయ కార్యక్రమం సందర్భంగా కనిగిరిలో బుధవారం ఏర్పాటు చేసిన ర్యాలీ దద్దరిల్లింది. స్థానిక చెక్ పోస్టు వద్ద నుంచి ఒంగోలు బస్టాండ్, పామూరు బస్టాండ్, కోర్టు సెంటర్ మీదుగా పవిత్రా కళ్యాణ మండపం వరకు సాగిన ర్యాలీ హోరెత్తింది. ర్యాలీలో పార్టీ శ్రేణులు నూతనోత్సాహంతో కేరింతలు కొట్టారు. మహిళా కార్యకర్తలు పార్టీ జెండాలు చేతబూని జై జగన్.. జై దద్దాల అంటూ నినదించారు. జన సునామీలా సాగిన ర్యాలీ వాహనంపై అగ్రభాగాన మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, పార్టీ రీజినల్ కో ఆర్డినేటర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్, రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యన్నారాయణరెడ్డి, పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్, జెడ్పీటీసీలు మడతల కస్తూరిరెడ్డి, గుంటక తిరుపతి రెడ్డి, మేకల శ్రీను, ఒకే రెడ్డి, ఎంపీపీలు దంతులూరి ప్రకాశం, గాయం సావిత్రి, అత్యాల జఫన్య, రామన లక్ష్మమ్మ, రామన తిరుపతిరెడ్డితో పాటు పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు ఆశీనులై ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. ర్యాలీలో పార్టీ శ్రేణులు, కార్యకర్తలు వేలాది సంఖ్యలో పాల్గొన్నారు. జై జగన్.. జై వాసన్న, జైజై దద్దాల నినాదాలతో పట్టణమంతా మార్మోగింది. తొలుత మండలంలోని నందన మార్లెళ్లలో గల బాలకోటేశ్వరస్వామి గుడిలో పూజలు చేశారు. అనంతరం చెక్‌పోస్టు వద్ద మహిళా నాయకులు వైఎం సరితా ప్రసాద్‌రెడ్డి, దద్దాల మంజు భార్గవి, పులి శాంతి, తమ్మినేని సుజాత, పీ దీప, కే లక్ష్మీమోహన్ హారతులిచ్చి ఘనస్వాగతం పలికారు. అనంతరం దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో పలువురు నాయకులు మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ కనిగిరి నియోజకవర్గ అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. పార్టీ శ్రేణులు, నాయకులు బాలినేని, చెవిరెడ్డి, దద్దాలను భారీ గజమాలలతో ఘనంగా సన్మానించారు.



ర్యాలీలో భారీగా పాల్గొన్న వైఎస్సార్ సీపీ శ్రేణులు



అభివాదం చేస్తున్న బాలినేని, చెవిరెడ్డి, దద్దాల

కార్యక్రమంలో వాసవీసత్ర సముదాయ జాతీయ అధ్యక్షుడు దేవకి వెంకటేశ్వర్లు, రైతు సంఘ జిల్లా అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, కల్లూరి రామిరెడ్డి, పార్టీ వైస్ చైర్మన్ ఆర్.మాణిక్యరావు, పసుపులేటి దీప, శ్రీరాం సతీష్, పులి శ్రీనివాసులరెడ్డి, వైస్ ఎంపీపీ జీ ధనుంజయ్, వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి, కటికల వెంకటరత్నం, మూలే గోపాల్‌రెడ్డి, యాదాల సాయి, మాదాల సుబ్బారావు, దేవకి రాజీవ్, దేవరాజ్, రామనబోయిన శ్రీను, దాదిరెడ్డి మాలకొండారెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ ఎస్కే చాంద్ బాషా, బజాజ్ బుజ్జీ, సిద్దారెడ్డి, శ్రీహరిరెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, మీరావలి, ఎస్కే ఖాజా, చింతం శ్రీను, పెన్నా ఏడుకొండలు, జీ అబ్రహం లింకన్, తిరుపతయ్య, బొట్టు శ్రీను, కనమర్లపుడి లక్ష్మీమోహన్, ప్యారీజాన్, నాగూర్‌బీ, సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడు కాసుల గురవయ్య యాదవ్, పార్టీ మండల అధ్యక్షుడు జీ బొర్రారెడ్డి, శ్రీనివాసులరెడ్డి, ఎస్కే రసూల్, మాలీ యాదవ్, నాగేంద్రారెడ్డి, మన్సూర్, నాగూర్‌బీ, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, జేసీఎస్ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

దద్దాలను గెలిపిద్దాం : పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి

కనిగిరి రూరల్: యువకుడు, విద్యావంతుడు, మనలో ఒకడైన వైఎస్సార్ సీపీ కనిగిరి నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్‌ను మనమంతా సమిష్టిగా పనిచేసి గెలిపించుకుందామని పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి అన్నారు. మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్ అధ్యక్షతన బుధవారం జరిగిన దద్దాల నారాయణ యాదవ్ పరిచయ సభలో ఆయన మాట్లాడారు. వైఎస్సార్ సీపీ శ్రేణులంతా ఐక్యంగా పనిచేసి కనిగిరి కొండపై మళ్లీ వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేద్దామని పిలుపునిచ్చారు. మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన గొప్ప యోధుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని కొనియాడారు. వెలిగొండ జలాలు త్వరలో రానున్నాయని, తద్వారా కనిగిరి ప్రాంతంలోని 30 చెరువులకు నీరు నింపనున్నట్లు వివరించారు. కృష్ణా జలాలు కనిగిరికి రాగానే ట్రిపుల్ ఐటీ కళాశాలకు శంకుస్థాపన జరుగుతుందని చెప్పారు. కనిగిరికి రెవెన్యూ డివిజన్ సాధనలో మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసులరెడ్డి కృషిని కొనియాడారు. మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్, జెడ్పీటీసీల సంఘ అధ్యక్షుడు గుంటక తిరుపతిరెడ్డి, జెడ్పీటీసీలు మడతల కస్తూరిరెడ్డి, మేకల శ్రీను, ఒకే రెడ్డి, రామన తిరుపతిరెడ్డి, ఎంపీపీలు దంతులూరి ప్రకాశం, అత్యాల జఫన్య, గాయం సావిత్రి, వాసవీ సత్ర సముదాయ జాతీయ అధ్యక్షుడు దేవకి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పార్టీ నిర్ణయమే శిరోధార్యమని, ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేసి దద్దాల నారాయణను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.

ఏఎంసీ మాజీ చైర్మన్ వైఎం సరితా ప్రసాద్ రెడ్డి, జీ బొర్రారెడ్డి, వైస్ చైర్మన్లు పులి శాంతి, మాణిక్యరావు, శ్రీరాం సతీష్, మద్దిరాల బ్రహ్మారెడ్డి, మాజీ ఎంపీపీ గాయం బలరాంరెడ్డి, తమ్మినేని సుజాతరెడ్డి, కల్లూరి రామిరెడ్డి, ఎస్.మోహన్‌రెడ్డి తదితరులు మాట్లాడుతూ దద్దాల నారాయణను గెలిపించుకునేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు సిరుప గోవర్ధన్‌రెడ్డి, బసిరెడ్డి పిచ్చిరెడ్డి, పిల్లి లక్ష్మీనారాయణరెడ్డి, ఎస్కే ఖాశింసా, డాక్టర్ రసూల్, చింతం శ్రీను, దాసరి మురళి, సయ్యద్ రసూల్, ఎస్కే రహీం, మార్తాల వెంకటేశ్వరరెడ్డి, పులి శ్రీను, పాలు జయరాంరెడ్డి, వై.మోహన్‌రెడ్డి, కోటమ్మ, అరుణోదర్, రామకృష్ణ, సుబ్బయ్య, గొట్టిముక్కల శ్రీను, మాదాల సుబ్బారావు, దేవకి రంగా, షఫీ, నాగూర్ వలి, తొగురు పిచ్చయ్య, చెరుకూరి కాశయ్య, ద్రోణాదుల చెంచులు, గ్యాస్ సందాని తదితరులు పాల్గొన్నారు.



బాలినేని, చెవిరెడ్డి, దద్దాలను గజమాలతో సన్మానిస్తున్న పార్టీ శ్రేణులు



మాట్లాడుతున్న పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్ రెడ్డి, వేదికపై నేతలు



మాట్లాడుతున్న ఏపీ రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యన్నారాయణరెడ్డి

కొండపి అభివృద్ధికి కృషి

- రెండు నెలల్లోనే అభివృద్ధి పనులు చేపట్టాం
- ఒక్క చాన్స్ ఇస్తే నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా
- పురపాలక, పట్టణాభివృద్ధి శాఖమంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్
- పొన్నలూరు మండలంలో 'పల్లెపల్లెకు సురేష్ అన్న సిద్ధం' కార్యక్రమం



ముప్పాళ్లలో మాట్లాడుతున్న మంత్రి ఆదిమూలపు సురేష్

పొన్నలూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయాలకు అనుగుణంగా కొండపి నియోజకవర్గ అభివృద్ధికి నిత్యం పనిచేస్తానని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు. మండలంలోని ముప్పాళ్ల, కొత్త శింగరబొట్లపాలెం, పాత శింగరబొట్లపాలెం, ఉప్పలదిన్నె గ్రామాల్లో బుధవారం 'పల్లెపల్లెకు సురేష్ అన్న సిద్ధం' కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సురేష్ ప్రజలతో మమేకమై సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. వెనుకబడిన కొండపి నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం పనిచేస్తానన్నారు. సమన్వయకర్తగా వచ్చిన రెండు నెలల్లోనే పలు ముఖ్యమైన అభివృద్ధి పనులు చేపట్టి, ప్రజల సమస్యలను సాధ్యమైనంత వరకు వెంటనే పరిష్కరించమన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.80 లక్షల వరకు ప్రజలకు అందించామన్నారు. తాను విద్యా శాఖ మంత్రిగా ఉన్న సమయంలో కొండపి నియోజకవర్గంలో విద్యాభివృద్ధికి సహకారం అందించానన్నారు.

మీలో ఒకడిని.. ఆశీర్వదించండి

గతంలో తాను గెలుపొందిన నియోజకవర్గాలను ప్రణాళిక ప్రకారం అభివృద్ధి చేశానని, కొండపి నియోజకవర్గ ప్రజలు కూడా ఆశీర్వదించి ఒక్క అవకాశం ఇస్తే ఈ ప్రాంత ప్రజల జీవన ప్రమాణాలు పెంచడానికి అన్ని విధాలుగా కృషి చేస్తానన్నారు. డబుల్ ఇంజన్ పద్ధతిలో రాష్ట్రంలో సీఎం వైఎస్, కొండపి నియోజకవర్గంలో తనను ఆదరిస్తే అభివృద్ధిని పరుగుపెట్టిస్తానని హామీ ఇచ్చారు. ప్రతిపక్ష నేతల మాయమాటలు, పసలేని ఆరోపణలు నమ్మవద్దని పిలుపునిచ్చారు. చంద్రబాబు 2014 ఎన్నికల్లో 600 హామీలిచ్చి ప్రజలను మోసం చేయడమే కాకుండా వ్యవస్థలను సర్వ నాశనం చేశాడని దుయ్యబట్టారు.

సంగమేశ్వరం ప్రాజెక్టు పూర్తి చేస్తాం

కొండపి నియోజకవర్గ జీవనాడి సంగమేశ్వరం ప్రాజెక్టు నిర్మాణాన్ని రెండేళ్లలోనే పూర్తి చేస్తామని మంత్రి సురేష్ హామీ ఇచ్చారు. తద్వారా 9500 ఎకరాలకు సాగు నీటితోపాటు మర్రిపూడి, జరుగుమల్లి, కొండపి, పొన్నలూరు మండల ప్రజలకు శాశ్వతంగా తాగు నీరు అందుతుందన్నారు. నియోజకవర్గంలో ఎలాంటి గ్రూపులు లేవని, ఉన్నది ఒక్క జగనన్న గ్రూపు మాత్రమేనన్నారు. వైఎస్సార్ సీపీ శ్రేణులకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయమే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, ఎంపీపీ కొండాబత్తిన మాధవరావు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పల్లపోలు బాలకోటిరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ పిల్లి తిరుపతిరెడ్డి, మాజీ మండల కన్వీనర్ పల్నాటి వెంకటేశ్వరరెడ్డి, సర్పంచ్ కూనం సుబ్బులు, చేవూరి పద్మనాభరెడ్డి, కూనం బ్రహ్మారెడ్డి, కోడూరి వెంకటరామిరెడ్డి, కూనం సుందరరామిరెడ్డి, దేవరపల్లి సురేంద్రరెడ్డి, సర్పంచ్ పెరిక రమేష్, కూరపాటి లక్ష్మీనారాయణరెడ్డి, వాసుపల్లి లక్ష్మీనరసారెడ్డి, కూరపాటి వేణుగోపాల్‌రెడ్డి, సర్పంచ్ పెరిక రమేష్, చిర్రా ఆదిరెడ్డి, దద్దాళి మాల్యాద్రి, పల్లపోలు కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహనీయుడు.. గిడుగు



పామూరులో మాట్లాడుతున్న జేవీవీ జాతీయ కార్యదర్శి గయాజ్‌బాషా

పామూరు: తెలుగుభాష ఔన్నత్యాన్ని యావత్ భారతదేశానికి చాటిచెప్పిన మహోన్నత వ్యక్తి గిడుగు రామ్మూర్తి పంతులు అని జనవిజ్ఞాన వేదిక జాతీయ కార్యదర్శి గయాజ్‌బాష కొనియాడారు. ప్రపంచ మాతృభాషా దినోత్సవాన్ని బుధవారం స్థానిక కస్తూరిబాగాంధీ బాలికా విద్యాలయంలో పాఠశాల ఎస్‌వో కటకం సజన అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటీష్ పాలకుల కాలంలోనే గిడుగు రామ్మూర్తి పంతులు తెలుగుభాష ఔన్నత్యాన్ని సమాజానికి తెలియజెప్పి బ్రిటీష్‌వారు కూడా తెలుగుభాష వైపు మక్కువ పెంచుకునేలా చేశారన్నారు. అడవి బాపిరాజు, కొమర్రాజు లక్ష్మణరావు, దేవులపల్లి కృష్ణశాస్త్రి వంటివారు కూడా తెలుగుభాషాభివృద్ధికి కృషిచేసిన వారిలో కొందరని తెలిపారు. అదేవిధంగా శ్రీకృష్ణదేవరాయలు కన్నడ రాజైనప్పటికీ దేశభాషలందు తెలుగులెస్స అని తెలుగుభాష గొప్పదనాన్ని కీర్తించారన్నారు. తెలుగుభాషకు ప్రాచీన హోదా దక్కిందంటే ఇలాంటి మహనీయుల కృషే కారణమని, తెలుగుభాష ఔన్నత్యాన్ని కాపాడుకునేందుకు ప్రతి భారతీయుడు కృషిచేయాలని పిలుపునిచ్చారు. ప్రతి విద్యార్థి తెలుగులో మాట్లాడటం, రాయడం కచ్చితంగా పాటించాలన్నారు. కార్యక్రమంలో కేజీబీవీ ఎస్‌వో కటకం సజన, ఏవో వాణి, జయలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మాతృభాష విశిష్టతను గుర్తెరగాలి...

సీఎస్ పురం (పామూరు): విద్యార్థులు మాతృభాష విశిష్టతను గుర్తెరగాలని నల్లమడుగుల జెడ్పీహెచ్ ఎస్ హెచ్ఎం బి.డేవిడ్ అన్నారు. మండలంలోని నల్లమడుగుల జెడ్పీహెచ్ఎస్‌లో బుధవారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం నిర్వహించారు. తెలుగుభాష ఉపాధ్యాయిని ఎస్కే రంజాన్‌బీ అధ్యక్షత వహించగా, హెచ్ఎం డేవిడ్ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ మాతృభాషపై పట్టుసాధించాలన్నారు. ఆంగ్లభాష మోజులో పడి మాతృభాషను మరవద్దని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

టంగుటూరు: విద్యార్థులు బాగా చదివి ఉన్న శిఖరాలు అధిరోహించాలని ఎంఈఓ-2 బాలాజీ సూచించారు. మండలంలోని జమ్ములపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల ఆత్మీయ వీడ్కోలు సభ బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఫ్లోరైడ్‌పై అప్రమత్తంగా ఉండాలి

పామూరు: ఫ్లోరైడ్‌పై ప్రజలు, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని ఒంగోలు రిమ్స్‌కు చెందిన ఫ్లోరోసిస్ నియంత్రణ అధికారి డాక్టర్ వి.అనిల్‌కుమార్ సూచించారు. మండలంలోని మోపాడు ఎంపీయూపీ పాఠశాలలో బుధవారం పాఠశాల హెచ్ఎం నక్కల నాగేశ్వరరావు అధ్యక్షతన విద్యార్థులకు ఫ్లోరోసిస్ నియంత్రణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అనిల్‌కుమార్ ఫ్లోరోసిస్ సోకిన వారి గురించి వివరించారు. ఫ్లోరోసిస్‌కు దూరంగా ఉండేందుకు ఐరన్, కాల్షియం గల ఆహార పదార్థాలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా బోరువాటర్ తాగకుండా మినరల్ వాటర్ తాగాలన్నారు. ఫ్లోరోసిస్ ఎక్కువ, తక్కువ అవడం వల్ల నష్టాలను చార్టుల ద్వారా వివరించారు. ఫ్లోరోసిస్ తీవ్రత పళ్ల దశ నుంచి ఎముకల వరకు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. వయోవృద్ధులు ఫ్లోరోసిస్‌తో బాధపడుతుంటే వారు రీహాబిలిటేషన్ కేంద్రాలకు ఎలా వెళ్లాలో వివరించారు. ఈ సందర్భంగా స్కూల్ సర్వే, కమ్యూనిటీ సర్వే చేసి నీటి నమూనాలను సేకరించారు. కార్యక్రమంలో డాక్టర్ జి.నరేంద్రనాథ్, ఎంఎల్‌హెచ్‌పీ రత్న ప్రమీల, కే విజయనిర్మాలదేవి, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.



ఫ్లోరోసిస్ నివారణ గురించి వివరిస్తున్న డాక్టర్ అనిల్‌కుమార్

వెంకటేశ్వర నాయుడుకు ఘన నివాళి

సీఎస్ పురం (పామూరు): మండలంలోని నల్లమడుగుల సచివాలయంలో వెల్ఫేర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న బేస్తవారిపేట మండలం బార్లకుంట గ్రామానికి చెందిన బిల్లా చిన వెంకటేశ్వరనాయుడు మంగళవారం వేకువజామున బేస్తవారిపేట మండలం పూసలపాడు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. బుధవారం సీఎస్ పురం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీడీవో జి.కృష్ణయ్య అధ్యక్షతన వెంకటేశ్వరనాయుడు సంతాపసభ నిర్వహించారు. వెంకటేశ్వరనాయుడు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. పలువురు సంతాపం తెలిపారు. కార్యక్రమంలో ఈవోపీఆర్‌డీ కే సుందరరామయ్య, ఎంపీటీసీ ముడుమాల నారాయణరెడ్డి, రాములమ్మ సర్పంచ్ సూరిపోగు రాజమ్మ, ఆంథోని, మానవహక్కుల సంఘ అధ్యక్షుడు డాక్టర్ గౌస్, మండలంలోని పలు సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

రహదారి నిర్మాణ పనుల పరిశీలన

మర్రిపూడి: పృథులగిరి లక్ష్మీనృసింహస్వామి కొండ నుంచి జాఫ్లాపురం వరకు నూతనంగా నిర్మిస్తున్న రహదారి పనులను బుధవారం ఎంపీపీల సంఘం జిల్లా అధ్యక్షుడు, మర్రిపూడి ఎంపీపీ వాకా వెంకటరెడ్డి, పీఆర్‌పీఐయూ డీఈ శ్రీధర్ రెడ్డి పరిశీలించారు. మర్రిపూడి వాటర్ ట్యాంక్ నుంచి పొదిలి కొండ వరకు అక్కడి నుంచి పొదిలి మండలం జాఫ్లాపురం వరకు 10.8 కిలోమీటర్లు మేర ఆర్‌డీఎఫ్ నిధులు రూ.8.5 కోట్లతో తారురోడ్ నిర్మించనున్నట్లు డీఈ శ్రీధర్‌రెడ్డి తెలిపారు. ఈ రహదారి పనులను లక్ష్మీనృసింహస్వామి తిరునాళ్లలోపు పూర్తి చేస్తామన్నారు. రహదారి నిర్మాణంలో భాగంగా 7 పైప్ కల్వర్డులు నిర్మించనున్నట్లు చెప్పారు. అలాగే స్థానిక గౌడాస్ కాలనీ నుంచి మురుగు శ్మశానం వైపు వెళ్లేందుకు మరో కల్వర్టు ఏర్పాటు చేయాలని స్థానిక సర్పంచ్ కె.భాస్కర్ కోరగా డీఈ అంగీకరించారు. మాచేపల్లి నాగయ్య, శ్రీనివాసరావు, కేశవరావు, ఈదుమూడి రవిప్రసాద్, పీఆర్ సిబ్బంది ఉన్నారు.

నేడు 'పల్లెపల్లెకు సురేష్ అన్న సిద్ధం' కార్యక్రమం

పొన్నలూరు: మండలంలోని పెదవెంకన్నపాలెం, విప్పగుంట, చౌటపాలెం గ్రామాల్లో గురువారం 'పల్లెపల్లెకు సురేష్ అన్న సిద్ధం' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పల్లపోలు బాలకోటిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు పెదవెంకన్నపాలెం, 12 గంటలకు విప్పగుంట, 2 గంటలకు చౌటపాలెం గ్రామాల్లో సిద్ధం కార్యక్రమం ఉంటుందన్నారు. రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి, వైఎస్సార్ సీపీ కొండపి నియోజవర్గ ఇన్‌చార్జి ఆదిమూలపు సురేష్ ప్రజలతో మమేకమవుతారని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

మంత్రి చొరవతో రేషన్ షాపు కేటాయింపు

టంగుటూరు: మండలంలోని కందులూరు గ్రామానికి చెందిన మక్కె స్వాతి డ్వాక్రాలో వీఓఏగా పని చేస్తూ చౌక ధరల దుకాణం(0848040) డీలరుగా కూడా కొనసాగుతోంది. అయితే ఆమె రెండు ఉద్యోగాలు చేస్తూ అందుబాటులో ఉండటం లేదని గ్రామస్తులు కొందరు ఇటీవల కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దీనిపై ఏపీఎం విచారణ చేపట్టగా మక్కె స్వాతి వీఓఏగా కొనసాగుతానని లిఖితపూర్వంగా అర్జీ అందించారు. ఈ నేపథ్యంలో తనను డీలర్‌గా నియమించాలని ఉప్పలపాటి సాయిసీత కోరగా ఆ మేరకు అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. రేషన్ దుకాణం కేటాయించేందుకు సహకరించిన మంత్రి ఆదిమూలపు సురేష్‌కు సాయిసీత కృతజ్ఞతలు తెలిపారు.

టెన్త్, ఇంటర్‌లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలి

జరుగుమల్లి: 10వ తరగతి, ఇంటర్మీడియెట్‌లో బాలికలు నూరు శాతం ఉత్తీర్ణత సాధించేలా చూడాలని జీసీడీఓ ఎం.ప్రమోద సూచించారు. మండల పరిధిలోని కె.బిట్రగుంటలో కేజీబీవీని ఆమె బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పంచతంత్ర అనే వినూత్న కార్యక్రమం ద్వారా రాష్ట్ర సంచాలకులు ఇంటర్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందిస్తున్నట్లు జీసీడీఓ పేర్కొన్నారు. కార్యక్రమంలో కేజీబీవీ ప్రిన్సిపాల్ స్రవంతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'జగనన్నకు చెబుదాం' గ్రీవెన్స్‌లు పరిష్కరించాలి

జరుగుమల్లి: 'జగనన్నకు చెబుదాం' గ్రీవెన్స్‌లు సత్వరమే పరిష్కరించాలని సచివాలయ కార్యదర్శులను ఎంపీడీఓ కె.జలజాక్షి ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గృహనిర్మాణం, జగనన్న క్యాంపెయిన్‌పై మండల కోఆర్డినేషన్ కమిటీ సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ.. కుల గణన సర్వే, ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ, ఆయుష్మాన్ భారత్ కార్డులు వేగంగా పంపిణీ చేయాలని సూచించారు. జరుగుమల్లి పరిధిలో గృహ నిర్మాణాల లక్ష్యం 601 కాగా 159 పూర్తయ్యాయని, బేస్‌మెంట్ లెవెల్‌లో 110 ఉన్నాయని హౌసింగ్ అధికారి కేఎస్ఆర్ సింగ్ తెలిపారు. ఈ నెలాఖరుకు 171 గృహాలు పూర్తి చేసేలా చూడాలని ఎంపీడీఓ సూచించారు. సమావేశంలో పంచాయతీ కార్యదర్శులు, ఇంజినీరింగ్ సహాయకులు, గృహ నిర్మాణ సిబ్బంది పాల్గొన్నారు.